# బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్

BSNLEU

## ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్, హైదరాబాద్

ఎఫ్ 2, పి&టి ఆఫీసర్స్ క్వార్టర్స్, ఆస్మాన్ మహల్, ఖైరతాబాద్, హైదారాబాద్-500004

ఫోన్ నం.040-23324896; మొబైల్-9440171616


సర్క్యులర్ తేదీ: 22.07.2016

ప్రియమైన కామ్రేడ్స్

## 27.7.2016న విజయోత్సవం జరపండి!
## పెన్షనర్లకు 78.2 శాతం డి ఏ మెర్జర్ పై పెన్షన్ చెల్లింపుకు ఆర్డర్సు
## పెన్షన్ చెల్లింపుకు ఇబ్బంది కలిగించే 60 శాతం ఆర్డరు రద్దుకు అంగీకారం
## ఉద్యోగుల, పెన్షనర్ల ఐక్య పోరాటానికి ఘన విజయం

1.10.2000 నుండి 9.6.2013 వరకు రిటైరయిన బిఎస్ఎన్ఎల్ పెన్షనర్సు (డిఓటి నుండి బిఎస్ఎన్ఎల్‌లో విలీనమయిన తరువాత రిటైరయిన వారు) మరియు ఫ్యామిలీ పెన్షనర్సుకు 78.2 శాతం డిఏ మెర్జర్ పై పెన్షన్ చెల్లింపుకు 5.7.2016న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదించింది. ఇందుకనుగుణముగా డిఓటి, 18.7.2016న ఆర్డర్సు ఇచ్చింది. ఈ ఆర్డర్సు ప్రకారం డిఓటి నుండి బిఎస్ఎన్ఎల్‌లో విలీనమయిన అనంతరం 1.10.2000 నుండి 1.1.2007లోగా రిటైరయిన పెన్షనర్లు/ ఫ్యామిలీ పెన్షనర్లకు 1.1.2007 నాటి పెన్షన్/ఫ్యామిలీ పెన్షన్(కమ్యూటెడ్ పోర్షన్‌తో కలిపి) కు 78.2 శాతం డియర్నెస్ రిలీఫ్ కలిపి ఆ మొత్తం పై 30 శాతం కలిపి ఆ విధముగా వచ్చిన మొత్తాన్ని రివైజ్డ్ పెన్షన్‌గా లెక్కించాలి. అయితే 1.1.2007 నుండి 9.6.2013 వరకు ఈ పెరుగుదల నోషనల్‌గా జరుగుతుంది. 10.6.2013 నుండి ఎరియర్సు చెల్లించబడతాయి. 1.1.2007 నుండి 9.6.2013 లోగా రిటైరయిన పెన్షనర్లు/ఫ్యామిలీ పెన్షనర్లకు 1.1.2007 నుండి వారి ప్రిరివైజ్డ్ బేసిక్ పేకి 78.2 శాతం డిఏ కలిపి ఆ మొత్తం పై 30 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇచ్చి వారి బేసిక్ పేని రివైజ్ చేసి దానికి అనుగుణముగా పెన్షన్‌ను రివైజ్ చేయాలి. ఇది 1.1.2007 నుండి 9.6.2013 వరకు నోషనల్‌గా అమలు జరుగుతుంది. 10.6.2013 నుండి ఎరియర్సు చెల్లించబడతాయి.

5.7.2016 న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం, డిఓటి మరియు బిఎస్ఎన్ఎల్ పెన్షనర్లకు పెన్షన్ చెల్లింపుకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే పూర్తిగా భరించేందుకు అంగీకరించింది. బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు ఉద్యోగి తరపున ప్రభుత్వానికి ప్రతినెలా పెన్షన్ కంట్రిబ్యూషన్ చెల్లిస్తే సరిపోతుంది. అంతకుమించి బిఎస్ఎన్ఎల్ భరించాల్సిన అవసరం లేదని మంత్రివర్గం నిర్ణయించింది. అంతకు ముందు 2006లో ప్రభుత్వము డిఓటి ద్వారా విడుదల చేసిన ఆర్డరు ప్రకారం బిఎస్ఎన్ఎల్ మరియు ఎంటిఎన్ఎల్‌లు ప్రభుత్వానికి చెల్లించే లైసెన్సు ఫీజు మరియు డివిడెండుతో పాటు బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వానికి చెల్లించే కార్పొరేట్ పన్ను, ఎక్సైజ్ డ్యూటీ, సర్వీసు ట్యాక్స్- ఈ చెల్లింపుల మొత్తంలో 60 శాతం వరకే డిఓటి మరియు బిఎస్ఎన్ఎల్‌లో రిటైరయిన వారి పెన్షన్ ఖర్చు కోసం ప్రభుత్వం భరిస్తుంది. పెన్షన్ ఖర్చు అంతకు మించితే ఆ మించిన మొత్తాన్ని బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వానికి చెల్లించాలి. ఇది ప్రభుత్వానికి బిఎస్ఎన్ఎల్ చెల్లించే పెన్షన్ కంట్రిబ్యూషన్‌కు అదనం. పెన్షన్ ఖర్చు 2011-12 నుండి ఈ 60 శాతం పరిమితి దాటిపోయింది. కాబట్టి ఆర్థిక మంత్రిత్వ శాఖ 78.2 శాతం డిఎ మెర్జర్ పై పెన్షన్ రివిజన్ విషయంలో అభ్యంతరం లేవనెత్తింది. ఈ ఆర్డరు కొనసాగితే 1.1.2017 నుండి జరిగే వేతన సవరణ ప్రకారం పెన్షన్ రివిజన్‌కు కూడా ఇబ్బంది కలుగుతుంది. ఈ 60 శాతం ఆర్డరు రద్దుకు ఇప్పుడు ప్రభుత్వము అంగీకరించింది కాబట్టి ఈ ఇబ్బందులుండవు. బిఎస్ఎన్ఎల్ పై పెన్షన్ ఖర్చులో కొంత భరించాల్సిన బాధ్యత కూడా వుండదు. పెన్షన్ ఖర్చును ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది.

ఈ విధముగా 78.2 శాతం డిఎ మెర్జర్ పై పెన్షన్ రివిజను మరియు పెన్షన్‌కు ఇబ్బంది కలిగించే 60 శాతం ఆర్డరు రద్దు, ఈ రెండు ఘన విజయాలు సాధించాము. అయితే ఈ ఘన విజయాలు ఉద్యోగుల, పెన్షనర్ల ఐక్య పోరాటం సాధించిన ఘన విజయాలు. ఇందులో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ మరియు ఎఐబిడిపిఎ (ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్/

డిఓటి పెన్షనర్స్ అసోసియేషన్) కీలకపాత్ర వహించాయి. ఇతర యూనియన్లు కలిసి రానప్పటికి 2009 ఆగస్టు 19,20 తేదీలలో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ రెండు రోజులు సమ్మె చేసి నాన్-ఎగ్జిక్యూటివ్స్ మరియు ఎగ్జిక్యూటివ్స్‌కు 78.2 డిఎ మెర్జర్ ప్రకారం వేతన సవరణ జరిపే విషయం సానుకూలముగా పరిశీలించేందుకు మేనేజిమెంటునుండి ఒక హామీని వేతన సవరణ ఒప్పందంలో సాధించింది. ఆ తరువాత ఫోరం ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు నాన్-ఎగ్జిక్యూటివ్ మరియు ఎగ్జిక్యూటివ్ యూనియన్లు సమైక్యముగా నోటీసునిచ్చిన అనంతరం 2012లో మేనేజిమెంటు 78.2 శాతం డిఎ మెర్జర్ పై వేతన సవరణకు ఇచ్చిన హామీని అమలు చేసేందుకు అంగీకరించింది. చివరికి 10.6.2013 నుండి సర్వీసులో వున్న ఉద్యోగులకు ఎరియర్సు చెల్లించే విధముగా 78.2 శాతం డిఎ మెర్జర్ ప్రకారం వేతన సవరణకు ప్రభుత్వము ఆర్డర్సు ఇచ్చింది. వెంటనే బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ మరియు ఎఐబిడిపిఎలు 10.6.2013 లోగా రిటైరయిన పెన్షనర్లకు కూడా 78.2 శాతం డిఎ మెరర్జర్ పై పెన్షన్ రివైజ్ చేయాలని డిమాండ్ చేశాయి. 60 శాతం ఆర్డరు రద్దుకు డిమాండ్ చేశాయి. బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల అధికారుల సంఘాల ఐక్యవేదిక ఫోరం కూడా ఈ డిమాండ్స్‌ను లేవనెత్తింది. ఇంతేగాక బిఎస్ఎన్ఎల్ నాన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్ల జెఎసి 27.11.2014న చేసిన సమ్మె డిమాండ్స్‌లో కూడా 78.2 శాతం డిఏ మెర్జర్ పై పెన్షన్ చెల్లించాలనే డిమాండ్ వున్నది.. ఫోరం ఆధ్వర్యంలో బిఎస్ఎన్ఎల్ పరిరక్షణకు 21,22 ఏప్రిల్ 2015న చేసిన మహత్తరమయిన రెండు రోజుల సమ్మెకి సంబంధించిన డిమాండ్స్‌లో పెన్షన్‌కు సంబంధించిన ఈ రెండు డిమాండ్స్ కూడా వున్నాయి. ఈ సమ్మె అనంతరం 1.5.2015న డిఓటి సెక్రెటరీ ఫోరం నాయకులతో జరిపిన చర్చలలో 78.2 శాతం డిఎ మెర్జర్ పై పెన్షన్ రివిజన్‌కు కేబినెట్ నోట్ త్వరలో ఫైనలైజ్ చేసి ప్రభుత్వానికి పంపిస్తామని, 60 శాతం ఆర్డరు రద్దు చేయాలనే డిమాండ్‌ను కూడా సానుకూలముగా పరిష్కరిస్తామని హామీ యిచ్చారు. ఆ తరువాత బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియను, ఫోరం నాయకులు మరియు ఏఐబిడిపిఏ నాయకులు అనేకసార్లు డిఓటి అధికారులను, మంత్రిని కలిసి ఈ డిమాండ్స్ త్వరగా పరిష్కరించాలని ఒత్తిడి చేశారు. చివరికి ఈ రెండు డిమాండ్స్‌ను 5.7.2016 న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదించింది. ఈ విధముగా 78.2 శాతం డిఎ మెర్జర్ కు హామీని ఒంటరిగా పోరాడి బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ సాధించింది. ఆ తరువాత ఫోరం ఆధ్వర్యంలో ఈ డిమాండ్స్ సాధనకు జరిగిన పోరాటంలో కీలకపాత్ర వహించింది. ఫోరం చేసిన పోరాటాలలో ఎఐబిడిపిఎ కూడా పాల్గొన్నది. ఇంతేగాక ఏఐబిడిపిఏ స్వతంత్రముగా అనేక పోరాటాలు నిర్వహించింది. 29.8.2013న ధర్నాలు, 25.10.2013న నిరసన దినంతో పాటు మంత్రికి టెలిగ్రాములు, 20.11.2014 న మార్చ్ టు సంచార్ భవన్ మరియు డిఓటి సెక్రెటరీకి మెమోరాండం, మే 2014న ప్రధానమంత్రికి పోస్ట్ కార్డ్ క్యాంపెయిన్, 21,22 జులై 2015న సిజిఎం ఆఫీస్/సీసీఏ ఆఫీసుల వద్ద రిలే నిరాహార దీక్షలు, 10.3.2016న ధర్నాలు తదితర కార్యక్రమాలు నిర్వహించింది.

ఈ విధముగా ఉద్యోగులు అధికారులు మరియు పెన్షనర్ల ఐక్య పోరాటాల వలన ఈ రెండు ఘనవిజయాలు సాధించగలిగాము.ఈ సందర్భముగా 27.7.2016న సమావేశాలు జరిపి ఈ ఘన విజయం ప్రాముఖ్యతని ఉద్యోగులకు వివరించటం, మిఠాయిలు పంచటం తదితర రూపాలలో విజయోత్సవం నిర్వహించాలని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ పిలుపునిచ్చింది. ఏఐబిడిపిఏ కూడా ఈ పిలుపు నిచ్చింది. కాబట్టి 27.7.2016న అన్ని జిల్లాలలో ఈ విజయోత్సవాన్ని ఏఐబిడిపిఏ తో కలిసి ఘనముగా నిర్వహించాలని జిల్లా కార్యదర్శులందరికి విజ్ఞప్తి చేస్తున్నాము.

అభినందనలతో

**జె. సంపత్‌రావు**

సర్కిల్ సెక్రటరీ